page 19_01 page 19.qxd 18-05-2026 PM 10:27 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
19 మే 2026 మంగళవారం పేజీలు 4

# దివ్యాంగుల ఆత్మవిశ్వాసానికి.. ప్రభుత్వ అండ

**: కలెక్టరేట్‌లో ట్రై సైకిళ్లు, వీల్‌చైర్లు, వినికిడి పరికరాల పంపిణీ**



**కర్నూలు, మే 18, ప్రభాతవార్త :** దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలో విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దివ్యాంగులకు 8 ట్రై సైకిళ్లు, 6 వీల్‌చైర్లు, వినికిడి లోపం ఉన్న ఇద్దరికి 2 వినికిడి పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని పేర్కొన్నారు. శారీరక ఇబ్బందులు ఉన్నప్పటికీ అనేక మంది దివ్యాంగులు విద్య, ఉద్యోగాలు, క్రీడలు తదితర రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్నారని, వారికి అవసరమైన సదుపాయాలు మరియు ప్రోత్సాహం అందించడం ద్వారా మరింత ఆత్మస్థైర్యం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు అవసరమైన సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించిన కలెక్టర్, వారి సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. అనంతరం విభిన్న ప్రతి భావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌తో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ఇప్పటివరకు దివ్యాంగులకు అందజేసిన సహాయక పరికరాల వివరాలపై ఆరా తీశారు. కొన్ని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో అర్హులైన దివ్యాంగులకు మాత్రమే పరికరాలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించి వాస్తవ పరిస్థితులపై నివేదిక సమర్పించాలని జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాయస్ ఫాతిమా, శాఖ సిబ్బంది, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.










# ప్రజా ఫిర్యాదులపై..తక్షణ చర్యలు

**: ప్రతి ఫిర్యాదుకు బాధ్యతగా ఎండార్స్‌మెంట్ ఇవ్వాలి**
**: పారదర్శక సేవలతో సంతృప్తి శాతం పెంచాలని సూచన**

**కర్నూలు, మే18, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న అర్జీల పరిష్కారంలో అధికారులు మరింత శ్రద్ధ, బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. పిటిషనర్లకు అందించే ఎండార్స్‌మెంట్ స్పష్టంగా, సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలని తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించలేని పరిస్థితుల్లో కారణాలను పూర్తిగా వివరించాలని ఆదేశించారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు స్థల పరిశీలన నిర్వహించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రీ ఓపెన్" మరియు "ఇంప్రాపర్ రెడ్రెసల్" కేసుల శాతాన్ని పూర్తిగా తగ్గించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సంతృప్తి శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, సునీత, శివప్రసాద్ రెడ్డి, రామసుబ్బయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# విచారణతో.. న్యాయం చేస్తాం

**: పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 128 వినతులు**



**కర్నూలు, మే 18, ప్రభాతవార్త :** జిల్లాలో ప్రజల సమస్యలను చట్టపరంగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. సోమవారం కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించి, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 128 ఫిర్యాదులు అందాయి. ఉద్యోగాల పేరుతో మోసాలు, ఆర్థిక లావాదేవీల్లో మోసపూరిత చర్యలు, కుటుంబ వివాదాలు, స్థలాలు మరియు ఇళ్లకు సంబంధించిన సమస్యలు ప్రధానంగా నమోదయ్యాయి. డీఎస్సీ ప్రభుత్వ ఎస్జీటీ ఉద్యోగం ఇప్పిస్తామని రూ.16 లక్షలు తీసుకుని మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఏ.క్యాంపుకు చెందిన మహిళ ఫిర్యాదు చేశారు. హోంగార్డ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన వ్యక్తిపై ఎలుకూరు బంగ్లాకు చెందిన వీరన్న గౌడ్ వినతి అందజేశారు. మొక్కజొన్న విత్తనాల కొనుగోలులో రూ.6.41 లక్షలు మోసం చేసిన వ్యాపారిపై కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామానికి చెందిన అబ్దుల్ షఫీ ఫిర్యాదు చేశారు. అలాగే కుటుంబ పోషణ సమస్య, ఇల్లు అద్దె వివాదం, ఇంటి పట్టా సమస్య, స్థల ఆక్రమణ వంటి అంశాలపై కూడా పలువురు బాధితులు వినతులు సమర్పించారు. ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ జరిపించి, చట్ట ప్రకారం త్వరితగతిన పరిష్కారం అందిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు న్యాయం కోసం పోలీసు శాఖను ఆశ్రయించినప్పుడు స్పందనలో ఎటువంటి ఆలస్యం ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సీఐలు రామాంజులు, రామయ్య నాయుడు, పార్థసారథి, రామకృష్ణ పాల్గొన్నారు.

# అధికారుల తీరు.. ప్రజలకు నమ్మకం కలిగించేలా ఉండాలి

**: జిల్లాలో రీఓపన్ శాతాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు**



**నంద్యాల, మే 18,ప్రభాతవార్తప్రతినిధి :** ప్రజల నుండి వచ్చే పిర్యాదులను అదికారులు సారనుకూల దృక్పదములో పరిశీలించి పిర్యాదుదారులతో నేరుగా చరవాని ద్వారా మాట్లాడి సమస్యలను పరిస్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదికారులను అదేశించారు.సోమవారము కలెక్టరేట్‌లో పిజిఆర్‌యస్‌హాల్లోనిర్వహించిన ప్రజా పరిస్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు ఇందులో 321 దరకాస్తులు అందాయని కలెక్టరు వెల్లడించారు. ఈసందర్బము కలెక్టరుమాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాల మేరకు ప్రజా పిర్యాదులపై సంబందిత శాఖల అదికారులు పోన్ ద్వారా మాట్లాడి సమస్యల పరిస్కారానికి కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ పంచాయితీ రాజ్ పోలీసు ,రెవెన్యు ,గ్రామీణాబివృద్ధి గ్రామీణ పేదరిక నిర్మూలనసంస్థ, వాటర్ రిసోర్సెస్ ,అర్టిసి ,సమగ్ర శిక్ష స్వర్ణాగ్రామ్ స్వర్ణవార్డు ఐసిడియస్ సాంఘిక సంక్షేమ ం అర్‌అండ్‌బి, శాఖల అదికారులు మాత్రమే పిర్యాదుదారు లతో మాట్లాడి సమస్యలను పరిస్కరించినటుల్ల తెలిపారు. మిగిలిన శాఖల అదికారులు కూడా ఇదే విదానాన్ని అనుసరించడములో ఎందకు విపలము అవుతున్నారని కలెక్టరు ప్రశ్నించారు. పిర్యాదుదారులకు ఇచ్చే ఎండార్సుమెంటులు స్పష్టంగా ప్రజలకు అర్ధమయ్యే సరళమైన తెలుగు భాలోల ఉండాలని సూచించారు. సంబందము లేదు వంటి నిర్లక్ష్య సమా దానాలు ఇవ్వకుండా బాద్యతాయుతంగా వ్యవహరించా లని కలెక్టరు అదేశించారు. అంగల భాషలో సమాదానాలు ఇవ్వడము వల్ల గ్రామీణ ప్రజలకు ఇబ్బంలు తలెత్తుతు న్నాయని పేర్కొన్నారు. పాములపాడు మండలానికి చెందిన ఒకే పోటోను పది రకాల అర్జిలకు అప్‌లోడ్ చేయడంపై కలెక్టరు తీవ్రఅసంతృప్తి వ్యక్తం చేశారు.

# సరదాగా ఈత కోసం వెళ్లి.. మృత్యు ఒడిలోకి..!

**: మృత్యు శకటంగా మారిన నీటి కుంట,**
**: సిపిఆర్ చికిత్స నిర్వహించిన ఎస్సై విశ్వ ప్రయత్నం వృథా**



**ఆలూరు మే 18, ప్రభాతవార్త :** ఈత కొట్టేందుకు సరదాగా స్నేహితులతో కలిసి ఓ విద్యార్థి నీటి కుంటలోకి వెళ్లి మునిగి ప్రాణాలు కోల్పోయిన విషాదకరమైన ఘటన ఆలూరు మండలం మనేకుర్తి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. సరదాగా ఈతకు వెళ్లిన నీటి కుంట తన పాలిట మృత్యు శకటంగా మారుతుందని ఆ యువకుడు ఊహించలేకపోయాడు. చివరకు నీటిలో మునిగిపోయి ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఆ తల్లిదండ్రులకు తీరని వేదన మిగిల్చింది.స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మనేకుర్తి గ్రామానికి చెందిన వీరేష్,శివమ్మ దంపతుల చిన్న కుమారుడు ఉపేంద్ర (18) స్థానిక కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు.సోమవారం ఉపేంద్ర తన స్నేహితులతో కలిసి గ్రామ సమీపంలోని ఒక నీటి కుంట వద్దకు ఈత కొట్టేందుకు వెళ్లాడు.ఈ క్రమంలో నీటి లోతును గమనించని ఉపేంద్ర ప్రమాదవశాత్తు అందులో మునిగిపోయాడు. విషయం స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.ఆలూరుఎస్ఐ సిబ్బందితో కలిసి హుటాహుటనా సంఘటన స్థలానికి వెళ్లి యువకుడు ఉపేంద్ర ను నీటి కుంట నుండి బయటకు తీసి ప్రాణాలు కాపాడేందుకూ ఎస్సై మన్మథ విజయ్ తీవ్రంగా శ్రమించాడు. ఛాతిపై చేతులతో నొక్కుతూ శ్వాస అందించేందుకు శతవిధాలా ప్రయత్నించారు. అయినప్పటికీ అప్పటికే పరిస్థితి విషమించడంతో ఉపేంద్ర మృత్యువు ఒడిలోకి చేరుకున్నాడు.దీంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చేతికి అంది వచ్చిన కుమారుడు మృత్యువాత పడడం చూసి బోరుమని కన్నీరు మున్నీరుగా విలపించారు.ఆలూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# జీవితంపై విరక్తిచెంది భార్య ఆత్మహత్య



**రుద్రవరం, మే 18 ప్రభాతవార్తః** మండల పరిధిలోని కోటకొండ గ్రామానికి చెందిన సౌభాగ్య (25) అనే వివాహిత మహిళ ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ జయప్ప తెలిపారు. సోమవారం ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మృతురాలు సౌభాగ్య భర్త పాములేటి తాగుడు, వ్యసనాలకు బానిసై కుటుంబ పోషణను పట్టించుకోకుండా జులాయిగా తిరుగుతూ ఉండడంతో అతని భార్య సౌభాగ్య తన జీవితంపై విరక్తిచెంది ఇంటిముందు కల్లాపు చల్లే సౌభాగ్య పౌడర్‌ను నీటిలో కలుపుకొని తాగిందన్నారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను చికిత్సనిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ కోలుకోలేక మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలు సౌభాగ్యకు ఒక కుమార్తె, కుమారులున్నారన్నారు. మృతురాలు తండ్రి చిన్నవీరయ్య ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# గర్భవతిని చేసి మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**కొలిమిగుండ్ల, మే 18, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిదిలోని పెట్నికోట గ్రామానికి చెందిన ఒక మహిళ భర్త చనిపోయి జీవిస్తున్న మహిళను అదే గ్రామానికి చెందిన గడ్డిగాళ్ళ కిరణ్ అనే వ్యక్తి నమ్మించి లైంగికంగా లోబరుచుకొని గర్భవతిని చేసి మోసం చేశారని సదరు మహిళ సోమవారం కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయగా ఆమె ఫిర్యాదు మేరకు జి కిరణ్‌పై కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల పోలీసులు తెలిపారు.

# బెల్టు తీయని.. ఎక్సైజ్ పోలీసులు..!



- **డివిజన్ పరిధిలో మారని బెల్టు నిర్వాహకుల దందా ..**
- **మాటలకే పరిమితమైన ఎక్సైజ్ శాఖ ..**

**బెల్టు నిర్వహిస్తే బెల్టు తీస్తామని హుకుం జారీచేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు మాటలకే పరిమితమయ్యారని డివిజన్ పరిధిలో ఆ శాఖపై ప్రజలు మండిపడుతున్నారు . ఈ తరుణంలో బెల్టు నిర్వాహకుల ఒక్కో బెల్టు షాపులో మూడు కేసులు బీర్లు ,ఆరు కేసుల క్వార్టర్లతో వారి ఆదాయంతో గల్లా పెట్టెలు గలగల మంటున్నాయి...**



**ఆదోని మే 18,ప్రభాతవార్త ప్రతినిధి ;** ప్రజల కోసం ఫ్రెండ్లీ పోలీసులు గా ఉన్న రక్షణ శాఖ సైతం కర్టెన్ సెర్చ్ పేరుతో పట్టణం ,పల్లెల్లో ఆకస్మిక దాడులు చేసి మద్యం సేవించి వాహనం నడిపే వారికి 10 వేల రూపాయలు డ్రంక్ డ్రైవ్ లో పెనాల్టీలు వేస్తున్నారు కానీ ? ఆ పల్లే ,పట్టణంలో వందల కొద్దీ పుట్ట గొడుగుల్ల నిర్వహిస్తున్న బెల్టు షాపులపై దాడులు చేసి ,కేసులు నమోదు చేసి ఎక్సైజ్ శాఖకు ఆ కేసులు బదిలీ చేయడం లేదంటూ రక్షణ శాఖపై ఆయా ప్రాంత మహిళలు మండిపడుతున్నారు . పేరుకే ప్రజా శ్రేయస్సు, ప్రజా పరిపాలన కోసం శాఖలు ,అవన్నీ ఆ శాఖల ఉద్యోగాలు నిర్వహించే ఆదాయ వనరులుగా మారాయి కానీ ? ప్రజలకోసం ప్రస్తావించి ఉంచిన టోల్ ఫ్రీ న్నె.లు ఆచరణలో మాత్రం శూన్యం అంటూ బెల్టు షాపుల వద్ద మద్యం బాబులు ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది . ఏది ఏమైనా ప్రజలు చెల్లించే పన్నులతో ,జీతాలు తీసుకుంటున్న ప్రధానంగా ఉన్న ఎక్సైజ్ ,పోలీసు శాఖ ప్రజలకోసం పనిచేయవలసింది పోయి స్వలాభం కోసం జేబులు నింపుకుంటున్నారంటూ ప్రజల్లో ఆయా శాఖ అభాసుపాలు అవుతుందని తేట తెల్లమవుతుంది . ప్రధానంగా ప్రముఖ పుణ్యక్షత్రమైన మంత్రాలయం లో ఒక్క వైన్ షాపు లేదు కానీ ,ఆ దేవాలయ కూతవేటు దూరంలో ఐదారు చోట్ల బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయం జరుగుతుంది . ఆదోనిలో వార్డుకి ఐదు చెప్పిన ,గ్రామాల్లో మూడు నుండి 5 చొప్పున , పత్తికొండ ,ఆలూరు ,ఎమ్మిగనూరు ఇలా చెప్పుకుంటే 18 ,19 మండలాల్లో వందలకొద్దీ బెల్టు షాపులు ఏదేచ్ఛగా కూటమి నాయకుల ప్రోద్భలంతో భయం లేకుండా నిర్వహిస్తున్నారని తెలుస్తుంది .ఏదిఏమైనా ప్రజాశ్రేయస్సుకోసం ఉన్న శాఖలో కొందరి అవినీతి అధికారులు ,ఉద్యోగుల తీరుతో కూటమి ప్రభుత్వానికి మాయని మచ్చగా బెల్టు దందా నడుస్తుందని తేటతెల్లమోతుంది .? జిల్లా కలెక్టర్ , లేదా జిల్లా ఎస్పీ బెల్టు నిర్వకుల ఆగడాలపై స్పందించి బెల్టు నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు .

# ప్లాస్టిక్ రహిత భోజనాలకు శ్రీకారము



**నంద్యాల, మే 18, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లాను ప్లాస్టిఖ రహిత జిల్లాగా తీర్చిదిద్దడములో ప్రజలందరు బాగస్వాములు కావాలని జిల్లా కలెక్టరు రాజకుమారి పిలుపునిచ్చారు. సోమవారము కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిస్కార వేదిక కు హాజరయ్యే ప్రజల కోసం ప్లాస్టిక్ రహిత లంచ్ కార్యక్రమాన్ని కలెక్టరు ప్రారంబించారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ పార్యవరణ పరిరక్షణకు ప్రాదాన్యతనిస్తూ సింగిల్ యూజఖ ప్లాస్టిక్ నిర్మూలన దిశగా నంద్యాల జిల్లా పరిపాలన పలు చర్యలు చేపడుతోందన్నారు. ప్లాస్టిక్ రహిత నంద్యాల లక్ష్య సాదనలో జిల్లా ప్రజలందరూ బాగస్వాములు కావాలని కోరారు. ఇందులో బాగంగనే ప్రతి సోమవారము నిర్వహించే ప్రజా సమస్యల పరిపస్కార వేదిక కు జిల్లాలోని వివిద ప్రాంతాల నుంచి సుమారు 400నుండి 450మంది ప్రజలు తమ సమస్యలను వినిపించేందుకు కలెక్టరేట్‌కు వస్తున్నారనితెలిపారు. ఎండ వానలను సైతము లెక్క చేయకుండా వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యము కలుగకుండా ప్రత్యేక రిసెప్షన్ ఏర్పాటుచేయడముతో పాటు వారి సమస్యలను శ్రద్దగా స్వీకరించి సంబందిత అదికారులను పంపిస్తున్నామని చెప్పారు. అదేవిదముగా ప్రజలకు మద్యహ్న బోజన సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నామని ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ సొసైటీ కాశీరెడ్డినాయనఆశ్రమమము మరియు నంద్యాల మున్సిపాల్టి సంయుక్తముగా సహాకిరిస్తున్నాయని వివరించారు. ప్రతి సోమవారము సుమారు 450మందికి భోజనాలు అందిస్తున్నట్లు కలెక్టరు తెలిపారు. ఇప్పటి వరకు విస్తరాకులపై సన్నని ప్లాస్టిక్ పొర ఉన్న పాత్రల్లో భోజనము వడ్డించే వారని అయితే పర్యావరణ హిత చర్యల్లో బాగంగా ఇకపై సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నివారించాలనే లక్ష్యంతో మున్సిపాల్టి సహకారములో 400స్టీల్ ప్లేట్లు 400స్టీల్ గ్లాస్సులను వినియోగములోకి తీసుకువచ్చినట్లుకలెక్టరు వెల్లడించారు. ఇదే సమయంలో సాదరణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మున్సిపాల్టి పరదిలో స్టీల్ ప్లేట్సు స్టీల్ గ్లాసెస్ బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు కలెక్టరు తెలిపారు. వివాహవ శుభకార్యాయాల్లో నామమాత్ర అద్దె చెల్లించి వాటినే వాడాని కలెక్టరు ప్రజలను కోరారు

# జీవో 322 ను రద్దు చేయాలి

: వెల్దుర్తి సొసైటీ లో జీ.ఓ పత్రాలను కాలుస్తున్న ఉద్యోగులు..



**వెల్దుర్తి, మే 18,ప్రభాతవార్త :** వెల్దుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద పి.ఎ.సి.యస్ (ప్రైమరీ అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటీ ) ఉద్యోగుల సంఘం నాయకులు కుమార్, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి, రాష్ట్ర అగ్రికల్చరల్ కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ జారీచేసిన జీ ఓ 322 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఆ జీవో కాపీలను ఆఫీసు ముందు కాల్చి నిరసన తెలియజేశారు.

# క్రీడాకారులు స్ఫూర్తితో.. ఆటలు ఆడాలి..!

: అడిషనల్ ఎస్పీ మహేష్.. : సిద్ధన గట్టు లో ముగిసిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు..




**వెల్దుర్తి, మే 18, ప్రభాతవార్త :** క్రీడాకారులు స్ఫూర్తితో ఆటలు ఆడాలని కర్నూలు జిల్లా అడిషనల్ ఎస్పీ మహేష్ అన్నారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం సిద్ధన గట్టు గ్రామంలో శ్రీ సిద్దేశ్వర స్వామి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ముగిశాయి. పోటీలలో దాదాపు 40 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ కు వెల్దుర్తి వెంకీ లెవెన్, సిద్ధన గట్టు భగత్ సింగ్ లెవెన్ జట్లు తలపడ్డాయి. వీటిలో వెల్దుర్తి వెంకీ 11 జట్టు ఆటలో తన ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి బహుమతి రూ. 1 లక్ష రూపాయలు దక్కించుకుంది. ఇక రెండో బహుమతి రూ. 50 వేలు సిద్ధన గట్టు భగత్ సింగ్ 11 జట్టు దక్కించుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ ఎస్పీ మహేష్, వెల్దుర్తి సర్కిల్ సీఐ యుగంధర్, వెల్దుర్తి ఎస్ఐ నరేష్, క్రిష్ణగిరి ఎస్సై కృష్ణమూర్తి లను సిద్ధన గట్టు గ్రామపెద్దలు,టోర్నమెంట్ నిర్వాహకులు, యువత ఘనంగా స్వాగతం పలికారు. పోటీల అనంతరం అతిథులకు శాలువా పూలమాలలతో సన్మానించారు. విజేతలకు వారి చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో క్రీడలు ఆటల పట్ల గ్రామ పెద్దలు ప్రోత్సహించాలన్నారు. ఇందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,యువత, టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# కర్మయోగి చేంజ్ మేనేజ్‌మెంట్ శిక్షణకు కమిషనర్



**కర్నూలు మున్సిపల్, మే 18, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హైదరాబాద్‌లో నిర్వహించనున్న కర్మయోగి చేంజ్ మేనేజ్‌మెంట్ ఫర్ సివిల్ సర్వీస్ ఆఫీసర్స్ అఫ్ ఆంధ్రప్రదేశ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం బయలుదేరి వెళ్లారు. దీంతో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణకి ఇంచార్జీ కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో నం.978 మేరకు మే 18 నుంచి 22 వరకు హైదరాబాద్‌లోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కళాశాల అఫ్ ఇండియా (ఏఎస్‌సీఐ)లో ఈశిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని ఐఏఎస్ అధికారులు, సీనియర్ నాన్ ఐఏఎస్ అధికారులతో పాటు కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ సి ఓబులేసు కూడ ఈశిక్షణలో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. శిక్షణలో పరిపాలనలో మార్పుల నిర్వహణ, ప్రజలకు వేగవంతమైన సేవలు అందచేత నిర్ణయాల్లో సమర్థనాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి, సాంకేతిక వినియోగం, బాధ్యతాయుత పాలన వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించనున్నారు.

# వార్డుల పునర్విభజన ప్రతిపాదిత ముసాయిదా విడుదల



**కర్నూలు మున్సిపల్, 18, ప్రభాతవార్త:** వార్డుల పునర్విభన ప్రతిపాదిత ముసాయిదాను విడుదల చేసి నగరపాలక కార్యాలయ నోటీసు బోర్డులో అతికించినట్లు ఇంచార్జీ కమిషనర్ ఆర్జీవి కృష్ణ పేర్కొన్నారు. ఈసందర్భంగా సిటి ప్లానర్ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద బాష, సూపరింటెండెంట్ సుబ్బన్నలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్జీలను నిర్ధేశిత గడువులోపు పరిష్కరించాలి

– నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ



**కర్నూలు మున్సిపల్, మే 18, ప్రభాతవార్త:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమానికి వచ్చే ఆర్జీలను నిర్ధేశిత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అధికారులను అదేశించారు. సోమవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 11 ఫిర్యాదులు రాగ వాటి పరిష్కారానికి చట్టపరిధిలో చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ జునైద్, ప్రజారోగ్యధికారి డా.ఎం రఘు, ఎంఈ మనోహర్‌రెడ్డి, ఆర్వో స్వర్ణలత, పట్టన ప్రణాళిక అధికారి అంజాద్ బాష, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాండవగల్లు పెద్ద చెరువు సాధన కమిటీ నాయకులు



**ఆదోని క్రైమ్, మే 18, ప్రభాతవార్త :** ఆదోని మండలంలోని పాండవగల్లు గ్రామ ప్రభుత్వ పెద్ద చెరువును తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం పెద్ద చెరువు సాధన కమిటీ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి క్యాంపు కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. భారీ సంఖ్యలో చేరుకున్న గ్రామస్తులు, కమిటీ సభ్యులు నినాదాలు చేస్తూ తమ ఆవేదన వ్యక్తం చేశారు. కొంతసేపు క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పెద్ద చెరువు సాధన కమిటీ కన్వీనర్ తాహేర్ వలి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి గ్రామ ప్రజలకు పెద్ద చెరువు సమస్య చిన్న విషయమేనని, అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచి రెండేళ్లు పూర్తవుతున్నప్పటికీ ఇప్పటివరకు గ్రామ సమస్యలపై దృష్టి సారించలేదని ఆరోపించారు. పాండవగల్లు గ్రామ ప్రజల జీవనాధారంగా ఉన్న ప్రభుత్వ పెద్ద చెరువును తక్షణమే ప్రభుత్వ పరిరక్షణలోకి తీసుకుని అభివృద్ధి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చెరువు సమస్య పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగితే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సాధన కమిటీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి..

: అబద్దాలతో గట్టెక్కిన కూటమి ప్రభుత్వం..




**డోన్, మే 18, ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అపద్దాలతో గట్టెక్కి కేంద్ర రాష్ట్ర ప్రజలని నట్టేట ముంచుతున్నాయని రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్ పట్టణ మండల అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి సోమేశ్ యాదవ్ లు విమర్శించారు సోమవారం రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు డోన్ వైసీపీ కార్యాలయం నుండి వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ ధరలను పెంచినందుకు నిరసనలు చేపట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు అనంతరం వైసీపీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి ఆర్డిఓ ఆఫీస్ కు చేరుకొని ఆర్డీవోకు పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను పెంచి ఇబ్బందులు గురి చేయడం మంచి పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు అబద్దాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందలమెక్కి ప్రజలను ముంచుతున్నారు అని విమర్శించారు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాలు ఎన్నికల వరకు ఏమీ తెలియనట్లుగా నటిస్తూ ఎన్నికల అనంతరం ఈ విధంగా ప్రజలపై భారం మోపడం ఎంతవరకు సమంజసమని వాపోయారు పెంచిన ధరలను తగ్గించేంతవరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలుస్తూ ఆందోళన చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మల్లంపల్లి రామచంద్రుడు పెయింటర్ వెంకటేష్ భాస్కర్ నాగేంద్ర వెంకట్ నాని పల్లె రాజు రామకృష్ణ 26 వార్డు రవి గౌడు 30 వ వార్డు గడ్డం సురేష్ పూజారి వంశీ తిమ్మాపురం నాగేంద్ర చనుగొండ్ల మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

# మూడు సంవత్సరాల నుండి ఇబ్బంది పెడుతున్నారు

: పారిశ్రామికవేత్త రాజయ్య గౌడ్..




**డోన్, మే 18, ప్రభాతవార్త :** నా పేరు పైన ఉన్న ఆస్తిని తనకు ఇవ్వడానికి కూడా అధికారులు దాదాపు మూడు సంవత్సరాల నుండి కార్యాలయాలు చుట్టూ తిప్పుకుంటూ తన ఇబ్బంది పెడుతున్నారని పారిశ్రామికవేత్త రాజయ్య గౌడ్ వాపోయారు సోమవారము స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట పాత్రికేయులతో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉడుములపాడు దగ్గర సర్వే నెంబర్ 351 ఎకరా పొలం ఉంది అందులో సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీం కింద మహాలక్ష్మి బోన్ మిల్ ఫ్యాక్టరీని 1976లో ఏర్పాటు చేశామని అప్పటినుండి కూడా నా పేరు పైనే ఉన్న ఆస్తిని మా అన్న భార్య అయిన లక్ష్మీదేవి పేరు పైన గత ఎమ్మార్వో అధికారులు ఆమె పైన రిజిస్టర్ చేయడంతో ఇదేమిటి అని అడిగితే మీరు కోర్టుకు వెళ్ళండి అని అధికారులు చెప్పడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు ఇంటి పన్ను కరెంట్ బిల్లు నా పేరు పైనే ఉన్నప్పటికీ మా వదిన పైన ఎలా రిజిస్టర్ చేస్తారని అధికారులను నిలదీస్తే వారు కోర్టుకు వెళ్లాలని చెప్పారని అయితే వారు చెప్పిన ప్రకారం ఆర్ ఓ ఆర్ కింద అప్పిలు చేయడమైనది నంద్యాల డిఆర్ఓ ఆర్డీవోలకు దగ్గరికి వెళ్లి సమస్యను వివరించి వినత పత్రాలు ఇవ్వడం జరిగింది వాటికి సంబంధించిన రిజిస్టర్ పత్రాలను కూడా అధికారులకు అందజేసినప్పటికీ సంవత్సరాల నుండి కాలయాపన చేస్తూ అధికారులు చుట్టూ తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు న్యాయం చేయాలని కోరారు అధికారులు రిజిస్టర్ పత్రాలలో పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరారు

# నేడు జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్

**పగిడ్యాల, మే 18,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలో ప్రాథమిక పాఠశాల, జెడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మంగళవారం నుండి స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్‌చేపట్టాలనీ మండల విద్యాశాఖాధికారులు -1,పి.సుభాన్, -2, యర్రం మురళీమోహన్‌రెడ్డిలు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులందరు కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామమంతా కలియ తిరిగి 1వ తరగతిలో విద్యార్థులను, అదేవిధంగా 6వ తరగతిలో విద్యార్థులను చేర్పించాలన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ టీచర్లు వర్కర్సు అందరు ఎన్రోల్‌ల్లెంట్ డ్రైవ్‌లో పాల్గొనవలసిన బాధ్యత ఎంతైనా వుందన్నానీ జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు అందరు హాజరుకావాలనీ మండల విద్యాశాఖాధికారులు తెలిపారు.

# జాతీయ రహదారిపై ప్రయాణికుల నిరసన

– భానుముక్కల క్రాస్ రోడ్డు వద్దకు బస్సులు నడపాలి

**పాములపాడు, మే 18, ప్రభాతవార్త:** పాములపాడు మండలం భానుముక్కల క్రాస్‌రోడ్డు వద్ద కర్నూలు వైపు నుండి వచ్చే బస్సులు జాతీయ రహదారి నుండి భానుముక్కల జంక్షన్ వరకు రాకుండా జాతీయ రహదారి అధికారులు రోడ్డును మూసివేశారని గతంలో విధంగా యధావిథంగా బస్సులు క్రాస్‌రోడ్డుకు వచ్చేందుకు మూసివేసిన రోడ్డును తెరవాలని ప్రయాణికులు జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. భానుమక్కల క్రాస్‌రోడ్డు వద్ద దాదాపుగా 6, 7 గ్రామాల ప్రజలు నిత్యం కర్నూలు, తదితర గ్రామాలకు ప్రయాణాలు చేస్తుంటారని భానుమక్కల జంక్షన వద్ద 6 గ్రామాల ప్రజలు నిత్యం ప్రయాణాలు చేస్తుంటారని అలాంది కర్నూలు వైపు నుండి వచ్చే బస్సులు భానుమక్కల జంక్షన్‌కు రాకుండా రోడ్డు మూసివేయడంతో మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులు దాదాపు అర కిలోమీటరు నడిచిరావాల్సి ఉంటుందని ఉన్నతాధికారులు స్పందించిన మూసిన రోడ్డును తెరిపించాలని లేనిపక్షంలో అత్యధిక సంఖ్యలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పుల్లయ్య, జనసేన నాయకులు ఉస్మాన్ బాష, ప్రయాణికులు పాల్గొన్నారు.



# కౌతాళంలో మోడల్ స్కూల్ లేక.. పేద విద్యార్థులకు చదువు దూరం..!

: పేద విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలవాలంటున్న ప్రజలు..




**కౌతాళం, మే 18, ప్రభాతవార్త:** కౌతాళం మండలం పశ్చిమ ప్రాంతమైన కర్నూలు జిల్లా కౌతాళం మండలం కర్ణాటక సరిహద్దులో ఉన్న వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు పొందింది. మండలంలో అధిక శాతం ప్రజలు వ్యవసాయం, కూలి పనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు, విద్యాపై అవగాహన లేకపోవడంతో చాలా మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. అయినప్పటికీ తమ పిల్లలు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రతి తల్లిదండ్రి కోరుకుంటున్నారు. అయితే ప్రస్తుతం ప్రైవేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయల ఫీజులు ఉండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లలను మంచి పాఠశాలల్లో చదివించలేక ఇబ్బందులు పడుతున్నాయి. కొంతమంది విద్యార్థులు చదువును మధ్యలోనే మానేసి పనులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో కౌతాళం మండలంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇంకా మండలంలోని అనేక కుటుంబాలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు, రాష్ట్రాలకు వలసలు వెళ్తుండటంతో విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం పడుతోంది. సరైన విద్యా వసతులు, హాస్టల్ సదుపాయాలు లేకపోవడంతో తల్లిదండ్రులు చదువుతున్న పిల్లలను కూడా మధ్యలోనే చదువు ఆపించి తమ వెంట వలసలకు తీసుకెళ్తున్నారు. దీంతో అనేక మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లే పరిస్థితి నెలకొంది. కౌతాళం మండలంలో బీసీ హాస్టల్ కూడా లేకపోవడం పేద విద్యార్థులకు మరింత ఇబ్బందిగా మారింది. గతంలో కౌతాళం మండలానికి మోడల్ స్కూల్ మంజూరైనప్పటికీ అది ఎందుకు ఇక్కడ ఏర్పాటు కాలేదనే విషయం ఇప్పటికీ ప్రజలకు అర్థం కావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలానికి రావాల్సిన మోడల్ స్కూల్ వేరే ప్రాంతానికి ఎలా వెళ్లిందన్న దానిపై ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయి. ఇటీవల నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో కూడా కౌతాళం మండలానికి మోడల్ స్కూల్ అవసరాన్ని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎంఈఓ1 రామాంజనేయులు, ఎంఈఓ2 శోభారాణిలను ప్రశ్నించగా పై అధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే ఇప్పటివరకు మోడల్ స్కూల్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు పై అధికారులకు పంపించలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. "ఎవరి ఒత్తిడితో ప్రతిపాదనలు నిలిచిపోయాయి?", "పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం ఇష్టం లేదా?" అంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం మండలంలోని అనేక గ్రామాల విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తోందని, దీనివల్ల ఆర్థిక భారం పెరగడంతో పాటు చదువు మానేసే పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌతాళం వంటి వెనుకబడిన మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ పేద విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావచ్చని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. కనీసం ఇప్పటికైనా జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు స్పందించి కౌతాళం మండలానికి మోడల్ స్కూల్ మంజూరు చేసి పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని మండల ప్రజలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# లాసెట్‌లో సత్తా చాటిన గూళ్యం యువతి

– లాసెట్‌లో 621వ ర్యాంకు



**హాలహర్వి, మే 18, ప్రభాతవార్త;** రాష్ట్రవ్యాప్తంగా సోమవారం విడుదలైన లా సెట్ ఫలితాల్లో హాలహర్వి మండలంలోని గూళ్యం గ్రామూననికి చెందిన సన్నమ్మ గారి కరువ కవిత రాష్ట్ర స్థాయిలో 621వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటింది. సాధారణ గ్రామీణ కుటుంబం నుంచి వచ్చిన కవిత ఎంతో కష్టపడి చదివి మంచి ర్యాంకును సాధించింది. గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచింది. కవిత తల్లిదండ్రులు కురువ లింగమల్లప్ప, నాగమ్మ ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నా విద్యే భవిష్యత్‌ను మార్చగలదని నమ్మకంతో కవితను చదివించారు. కవిత నిరంతరం కష్టపడుతూ చదువుతూ లాసెట్‌లో మంచి ర్యాంకు సాధించి అందరి మన్ననలు పొందుతోంది. ఆమె సాధించిన ర్యాంకుపై కళాశాల అధ్యాపకులు, స్నేహితులు, గ్రామపెద్దలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ న్యాయమూర్తి కావడమే తన లక్ష్యమని చెప్పారు. పట్టుదల, క్రమశిక్షనతో చదివితే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. న్యాయమూర్తినై సేవలందిస్తానని ఆమె తెలిపారు.

# చెలిమిల్ల, పాములపాడు మాన్యం భూముల వేలం పాటలు



**పాములపాడు, మే 18, ప్రభాతవార్త:** పాములపాడు మండలంలోని చెలిమిల్ల గ్రామంలో శ్రీరామ ఈశ్వర, ఆంజనేయస్వామిల మాన్యం భూములు ఈవో లక్ష్మీనారాయణ, దేవాదాయశాఖ అధికారి నారాయణలు వేలం పాటలు నిర్వహించారు. మొత్తం 39.40 ఎకరాలు 15 మంది డిపాజిటర్లు వేలం పాటలు పాడగా రూ.2.27 లక్షలు ఆదాయం వచ్చింది. గత సంవత్సరం కంటే ఈసంవత్సరం 13 వేలు తగ్గింది. అదేవిధంగా పాములపాడు గ్రామంలో శ్రీచెన్నకేశవ ఆంజనేయస్వామి, శ్రీచౌడేశ్వరీదేవత, శ్రీనాగలింగేశ్వరస్వామిల మాన్యం భూములు 63.14 ఎకరాలకు వేలం పాట నిర్వహించగా రూ.6,65,500 ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. ఇది గత సంవత్సరం కంటే ఈసంవత్సరం అదనంగా రూ.3 లక్షలు పెరిగినట్లు తెలిపారు. కార్యక్రమంలో నారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

# 20న గ్రామ సచివాలయాల ఎదుట ఉపాధికూలీల నిరసన - వ్యాకాస..

**పగిడ్యాల, మే 18, ప్రభాతవార్త :** ఉపాధిహామీ పనులకు నిదులు కేటాయించకుండా కేంద్ర, రాష్ట్రం కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందనీ, అందుకు నిరసనగా ఈనెల 20వతేదీన గ్రామ సచివాలయాల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టామనీ కావున కార్యక్రమంలో ఉపాధిహామీ కార్మికులు, పేదలు రైతులు, కౌలు రైతులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ వ్యాకాస జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్ పిలుపు నిచ్చారు. సోమవారం పగిడ్యాలలో కేసి కెనాల్ దగ్గర పంటకాలువల పనులను చేస్తున్న ఉపాధికూలీల పనిప్రదేశంలో వారిని కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పక్కీర్‌సాహెబ్ మాట్లాడుతూ రెండు దఫాలు ఫోటో పేస్‌యాప్‌తో 400మంది పనిచేసే వాళ్ల కేవలం వందమంది పనులకు హాజరవుతున్నారన్నారు. పనిచేసే ప్రదేశం నుండి దాదాపు 2కిలోమీటర్ల దూరం వెళ్లి ఫోటో దిగాల్సి వస్తుందన్నారు. రూ.307లు ఇస్తామనీ



చెప్పి ఆచరణలో రోజుకు రూ. 150లు నుండి రూ.200లు వరకు మాత్రమే వస్తున్నాయన్నారు. పనిప్రదేశంలో మజ్జిగ, టెంట్లు, ఏర్పాటు చేయాల్సి ఉండగా కనీసం మంచి నీటిసౌకర్యం కల్పించలేదనీ అన్నారు. ఉపాధిహామీ పథకానికి నిదులు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కేటాయించాలన్నారు. అలాగే రెండు దఫాలు ఫోటోలు తీసే పేస్ యాప్ ను రద్దుచేయాలన్నారు. వేసవిలో సమ్మర్ అలవెన్స్ మంచినీరు టెంటు ఏర్పాటు చేయడంతోపాటు ఉపాధిహామీ కూలీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను కోరుతూ ఈ నెల 20వతేదీన సచివాలయాల వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో ఉపాధికూలీలు పాల్గొని జయప్రధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకురాలు గంధం ఉశేనమ్మ, ఉపాధికూలీలు ఆజయ్, మునిస్వామి, ఏసన్న, మద్దిలేటి, ఓబులేసు, ఎర్రన్న,ప్రకాశం, కాంతమ్మ, జయమ్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలు డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి



**వెలుగోడు,మే 18,ప్రభాతవార్త:** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెరిగిన పెట్రోలు, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతు సోమవారం సిఐటియు నాయకులు నిరసన తెలిపారు. సోమవారం పట్టణంలోని బస్టాండు వెంకటయ్య అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ప్రజలపై పెనుభారంగా పడిన ధరలను తగ్గించాలని లేని పక్షంలో దశల వారిగా ఆంధోళనలు చేపడుతామని వారు తెలిపారు.జ ఈ కార్యక్రమంలో అవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్‌రఫీ, గ్రామ పంచాయతీ జిల్లా నాయకులు రామాంజనేయులు, సిఐటియు కార్యదర్శి నాగమోహన్,కరిముల్లా, కృష్ణ, దేవరాజు, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలపై ఎం.పి.బైరెడ్డి శబరి మాట్లాడాలి..

- వైసిపి సమన్వయకర్త డా.ధారా సుధీర్



**నందికొట్కూరు,మే 18,ప్రభాతవార్త:** పెరిగిన పెట్రోలు డీజిల్ ధరలతో ప్రజలు పడుతున్న ఇబ్బందలపై నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్.బైరెడ్డి శబరి పార్లమెంట్‌లో మాట్లాడాలని వైసిపి నియోజకవర్గం సమన్వకర్త డాక్టర్. ధారా సుదీర్ అన్నారు. సోమవారం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు స్థానిక రెవిన్యూ కార్యాలయం వద్ద పెరిగిన ధరలపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ ధరలు పెరగడంపై ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారని, ప్రజలను పక్కదారి పట్టించేందుకు సైకిల్ యాత్ర డ్రామా చేపట్టారని,నందికొట్కూరు ఎమ్మెల్యే మోటారు సైకిల్‌పై తిరగడం కాదు ధరలపై అసెంబ్లీ గళం విప్పాలన్నారు. అలాగే మున్సిపాల్టిలో అధికారులను బెదిరించడం కాదని, జరుగుతున్న అవినీతిని ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలతో అభివృద్ధి కుంటుపడిందని తిరిగి రాష్ట్రం గాడిలో పడాలంటే నారా చంద్రబాబునాయుడు రాజీనామా చేయాలని ఆయన సూచించారు. 33 శాతం టాక్సి కడుతున్నామని, పక్క రాష్ట్రాల్లో 22 శాతం ఉందని దీనిపై ఎం.పి. ఎమ్మెల్యేలు మాట్లాడాలని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం సైకిల్ డ్రామాలు ఆపకపోతే ప్రజల పక్షాన వైసిపి పోరాడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తులసీరెడ్డి, జబ్బారుమియ్య, మన్సూర్‌బాష, యాటా ఓబులేష్, మాధూరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కారించాలి




**నందికొట్కూరు,మే 18,ప్రభాతవార్త:** ఉపాధి హామీ కూలీల సమస్యలు వెంటనే పరిస్కారించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని దామగట్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉపాది కూలీలు తమ సమస్యలను వివరించారు. గత సంవత్సరం పని చేసిన 30 కుటుంబాలకు ఇంత వరకు బిల్లులు ఇవ్వలేదని,పనులు జరుగుతున్న ప్రాంతంలో కనీస వసతులు నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ, మెడికల్ కిట్లు లాంటి సదుపాయాలు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలీ రూ.600 లకు పెంచాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలి,ఉపాధి హామీ పనిలో చనిపోతే రూ.10 లక్షలు పరిమారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సచివాలయం పంచాయితీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉపాది కూలీలు పాల్గొన్నారు.

# చింత పిచ్చలాట ఆడుతున్న 12 మంది అరెస్టు

- రూ.83,450 లు సీజ్..



**మిడుతూరు,మే 18,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పీర్‌సాహెబ్‌పేట గ్రామం ఊరు బయట అదే గ్రామానికి చెందిన 12 మంది వ్యక్తులు చింత పిచ్చలాట ఆడుతుండగా అరెస్టు చేసినట్లు ఎస్సై ఓబులేష్ తెలిపారు. సోమవారం భారీ ఎత్తున డబ్బు పెట్టి పిచ్చలాట ఆడుతున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్ళి వారిని అరెస్టు చేసి వారి వద్ద ఉన్న రూ.83,450 లు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై సుబ్బయ్య, పోలీసులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# 20, 21వ తేదిలో డిమాండుడే నిరసనలు

**కోవెలకుంట్ల,మే 18,ప్రభాతవార్త :** ఈ నెల 20,21వ తేదిల్లో ఏపిపిఇడి నేషనల్‌మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ అద్వర్యంలో డిమాండ్సుడే నిరపనలు బోజన విరాయ సమయంలోచేస్తున్నట్లు యూనియన్ నాయకులు శిశరామ్ చెప్పారు. గేట్‌మీటింగ్ ద్వారా సమస్యల పరిష్కారించాలని కోరుతూ నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కెశివరాం డిశ్రీనివాసరెడ్డి చైర్మన్ కెసుదర్శన్‌రావు జిల్లా వర్కింగ్ ప్రిసిడెంట్ విపి రెడ్డి రాష్ట్ర కార్యదర్శులు కెలక్ష్మికాంత్ రాజశేఖరు తెలిపారు.

# సహాకార సంఘాల ఉద్యోగుల నిరసన

**జూపాడుబంగ్లా,మే 18,ప్రభాతవార్త:** సహకార సంఘాల బలోపేతం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జీవో నెంబరు 322 సహకార సంఘాల మనుగడకు తీవ్ర అన్యాయం కలిగించేలా ఉందని దానిని వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిదిలోని 80.బన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు ఉద్యోగులు నలుపు రంగు వస్త్రాలు ధరించి విధులకు హాజరయ్యారు.పిఏపిఎస్ ఉద్యోగులకు నష్టం కలిగించేలా ఉన్న జీవో ను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ, హరిప్రసాద్‌రావు, ఎం. మహేశ్వరుడు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# దూదేకుల సంఘం ఆధ్వర్యంలో నీళ్ళ బాటిళ్ళు పంపిణి




**నందికొట్కూరు,మే 18,ప్రభాతవార్త:** ఎండలు మండిపోతున్నాయని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎస్.భాజీ ఆదేశాల మేరకు పట్టణంలోని పటేల్ సెంటర్ లో ఉచిత మంచినీళ్ళ పంపిణి కార్యక్రమం ఏర్పాటు చేశారు. సోమవారం దూదేకుల ఖాజీవలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై చంద్రశేఖర్ పాల్గొని ప్రారంభించారు. ప్రజలకు మంచినీరు వసతి ఏర్పాటు చేయడం చాల మంచిదని, చుట్టు ప్రక్కల గ్రామాల నుండి ప్రజలు వస్తుంటారని ఇలాంటి వసతి కల్పించడం అభినందనీయమన్నారు. దాదాపు 400 మందికి బాటిళ్ళను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం దూదేకుల సంఘం అధ్యక్షులు మాభాష, మాజీ కౌన్సిలర్ చాంద్‌బాష, పట్టణ యూత్ అధ్యక్షులు మన్సూర్ తదిత్తానిక నాయకులు, ఉపాది కూలీలు పాల్గొన్నారు.

# విద్యార్థులు పుస్తకాలతో పాటు వార్తా పత్రికలు చదవాలి

- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ

**పగిడ్యాల, మే 18, ప్రభాతవార్త :** విద్యార్థులు పుస్తకాలతో పాటు వార్తా పత్రికలు చదవాలనీ గ్రంథాలయ అధికారిణి కే.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ అధికారిణి ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిభిరము నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి మాట్లాడుతూ గ్రంథాలయంలో పుస్తకాలతో పాటు వివిధ రకాల వార్తా పత్రిలు వుంటాయన్నారు. వార్త పత్రికలను చదవడం వల్ల రాష్ట్రదేశంలో జరిగే పరిణామాలను కూడా తెలుసుకోవచ్చున్నారు. విద్యార్థులు " బొమ్మరిల్లు కథలు " అనేక కథలలో మేలు చేస్తే మేలు జరుగుతుంది అనే కథను విద్యార్థులచేత చదివించి దాని భావమును విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు స్వీట్స్, చాక్ లెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ..

: కోసిగి మండలంలో మొదటి విడత కింద 9 వేల పుస్తకాలు మంజూరు..

: పుస్తకాలు మాత్రమే రాగా, యూనిఫాంలు లేవు..




**కోసిగి, మే 18, ప్రభాతవార్త :** కోసిగి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సంబందించి పాఠ్యపుస్తకాలను మండల విద్యాధికారులు బాలయ్య, శ్రీనివాసులుఆయా పాఠశాలలకు పంపిణీ చేసారు..సోమవారం కోసిగిలోని బాలుర ఉన్నత పాఠశాలలోనిల్వ ఉంచిన పాఠ్యపుస్తకాలను వారు ఉపాధ్యాయులకు పంపిణీ చేసారు..ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందినపాఠశాలల ఉపాధ్యాయులు ఆటోలు, వాహనాలలో తమతమ పాఠశాలలకు తరలించారు.. మండలంలోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలకు సంబందించి మొత్తం 64 వేల పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉండగా అందులోకేవలం 9 వేల పాఠ్యపుస్తకాలు మాత్రమే కోసిగి మండలానికి చేరాయి.. పూర్తిస్థాయిలో మిగతా పాఠ్యపుస్తకాలు కూడా త్వరలోవస్తాయని విద్యాధికారి బాలయ్య తెలిపారు..కాకానీ పాఠశాలలకు సంబందించిన సంచులను మాత్రం అరకొరగా అందించి చేతులు దులుపుకున్నారు.. ఏదీ ఏమైనప్పటికి పాఠశాలలు తెరిచేనాటికి పుస్తకాలను పూర్తిస్థాయిలో వస్తాయని విద్యాధికారులు తెలుపుతునా న్నరు ఇక నోట్‌పుస్తకాలు కూడా ఇంకా పలు మండల కేంద్రాలకు రాలేదు.. వాటిని కూడా త్వరలో సరఫరా చేసేందుకు నూతన ప్రభుత్వం ప్రయత్నం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు..జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలకు సంబందించి అన్ని సబ్జెక్టులు రాగా, 9వ తరగతికి 5 సబ్జెక్టులు, 8వ తరగతికి 3 సబ్జెక్టులు, 7వతరగతికి అన్ని, 6వ తరగతికి కూడా అన్ని సబ్జెక్టులతో కలసి మొత్తం 9 వేల పాఠ్యపుస్తకాలు వచ్చినట్లు తెలిపారు.. ఇందులోభాగంగా మొదటిగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు సంబందించి పీడీ ఖలీల్ అహ్మద్ పాఠ్యపుస్తకాలను తమ పాఠశాలకుఆటోలలో తరలించారు..

# 54 రోజులకు చేరిన రిలే నిరాహార దీక్షలు



**నందికొట్కూరు,మే 18,ప్రభాతవార్త:** 98 జీవో ప్రకారం తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతు శ్రీశైలం నీటి ముంపు భాధితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 54 రోజులకు చేరుకున్నాయి. సోమవారం స్థానిక ఎన్జీవో భవనం వద్ద చేపట్టిన దీక్షలో భాధితులు జయన్న మాట్లాడుతు బాబు వస్తే జాబు వస్తాది అని 22 ఏళ్లుగా నారా చంద్రబాబునాయుడు హామీ ఇస్తున్నాడని ఈ హామీ నీటి ముంపు భాధితులకు వర్తించదా అని వారు ప్రశ్నించారు. 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెబుతున్నా అందులో నీటి ముంపు భాధితుల ఊసే ఎత్తడం లేదని, 20 కేజీ బియ్యం కాదు 25 ఏళ్ళ జీవితకాల ఉపాధి నిస్తామని ఆనాడు చెప్పిన పవన్ కళ్యాణ్ నేడు నోరు మెదపడంలేదని ఇప్పటికైన కూటమి ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఎంత వరకు అయిన పోరాడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీను, రాజారావు, నాగేంద్రుడు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# పురాతనమైన బావిని కాపాడండి

**నంద్యాల హాస్పటల్,మే 18, ప్రభాతవార్త:** పట్టణంలోని వైయస్సార్ నగర్ అతి సమీపంలోపంట పొలాలలో ఒక పురాతనమైన బావి ఎంతో లోతు ఉందో తెలియని పరిస్థితి.చాల ప్రమాదకరంగా ఉన్న ఈ ప్రాంతంలో ఎవరైన పొరపాటుగా అటు వెళ్ళారంటే అంతే సంగతులు, గతంలో ఈ బావిలో భార్యభర్తలు కొట్లాడుకొని ఇంటి దగ్గర నుండి పారిపోయి బావిలో పడి చనిపోయిన ధాఖలాలు ఎన్నో ఉన్నాయని చర్చించుకుంటున్నారు. వేసవి కాలం అయినా బావి నిండా నీరు పుష్కలంగా ఉంది. బావి గోడలు పడిపోయిఉన్నాయి. నిత్యం ఇక్కడ పశువులు, గొర్రెల మందలు వెళుతుంటాయి. అప్పుడప్పుడు ఇక్కడ ప్రమాదాలు జరుగుతుంటాయి. కావున ఈ బావిని గ్రామ రెవిన్యూ అధికారులు, భూగర్భ జలవనరుల అధికారులు, గ్రామ పంచాయితీ అధికారులు, పురావస్తుశాఖ అధికారులు , మున్సిపల్ అధికారులు సంయుక్తంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి మరమ్మత్తులు చేపట్టాలని పలువురు కోరారు.



# జంబులమ్మతల్లి గుడిలో జడ్పీటీసీ పూజలు

**పాములపాడు, మే 18, ప్రభాతవార్తః** పాములపాడు మండలం జూటూరు గ్రామంలో శ్రీజంబులమ్మ గుడి మూడవ వార్షికోత్సవం సందర్భంగా గ్రామకమిటీ ఆహ్వానం మేరకు జడ్పీటీసీ సభ్యులు జ్యోతి రామలింగేశ్వర్‌రెడ్డి పూజలు నిర్వహించారు. జూటూరు, చుట్టు పక్కల గ్రామాలు మంచి పంటలతో రైతులు సుఖసంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమలో నాయకులు వెంకటేశ్వం రెడ్డి, నాయిని మధుసూధన్‌రావు, మనోహర్, రమేష్ ఆచారి, కులాయప్ప, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఫిజియోథెరిపితో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

- డాక్టర్ సంతోష్‌కుమార్‌రెడ్డి



**రుద్రవరం, మే 18, ప్రభాతవార్తః** ఫిజియోథెరిపి ద్వారా మన ఆరోగ్యాన్ని కొంతమేరకు కాపాడుకోవచ్చని డాక్టర్ సంతోష్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనం నందు ఫిజియోథెరిపి డాక్టర్ సంతోష్‌కుమార్‌రెడ్డి పలు శాఖల అధికారులకు, ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జీవన శైలిలో ఫిజియోథెరిపి చేయడం ద్వారా కొన్ని అనారోగ్యసమస్యల నుండి మనం ఆరోగ్యంగా ఉండేవిధంగా చేసుకోవచ్చన్నారు. అలాగే ఫిజియోథెరిపి వల్ల కలిగే కొని న లాభాలు ఆయన అధికారులకు, ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈకార్యక్రమంలో ఏవో సుబ్రమణ్యం, ఎంఈవో-2 లక్ష్మీ, జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, ఏపీఎం వసంతకుమారి, వ్యవసాయ విస్తరణాధికారి రాజు, వెలుగు సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది వ్యవసాయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.


**కెనరా బ్యాంక్ Canara Bank** — చిప్పగిరి బ్రాంచ్, చిప్పగిరి, కర్నూలు జిల్లా, ఆం.ప్ర-518396. మొబైల్: 94409 05422

**స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, చిప్పగిరి బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు): శ్రీ కె. ఖాజన్న, తండ్రి: హనుమంతప్ప, డి నెం.4-33, యేరూర్ గ్రామం, చిప్పగిరి మండలం, చిప్పగిరి, కర్నూలు-518396 (ఋణగ్రహీత). శ్రీమతి లాలమ్మ కరిమిటి, భర్త: హనుమంతప్ప, డి నెం.4-33, యేరూర్ గ్రామం, చిప్పగిరి మండలం, చిప్పగిరి, కర్నూలు-518396 (ఋణగ్రహీత). శ్రీ కె. మోహన్, తండ్రి: అంజినయ్య, యేరూర్ గ్రామం, చిప్పగిరి మండలం, చిప్పగిరి, కర్నూలు-518396 (హామీదారు) వారు తేది. 17-04-2026 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.1,82,990.33/- (అక్షరాల ఒక లక్ష ఎనభై రెండు వేల తొమ్మిది వందల తొంభై రూపాయల ముప్పై మూడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఛార్జీలు కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, చిప్పగిరి బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది. 08-06-2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైది.

**ఇ-వేలం తేది & సమయం: 08-06-2026, ఉ॥ 10.30 గం॥లకు**

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది.07-06-2026, సా॥ 04:00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

**ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:**

చిప్పగిరి మండలం, ఏరూర్ గ్రామ పంచాయతీ పరిధి, సర్వే నెం. 374-A లో డోర్ నెం. 4/33 కలిగిన రెసిడెన్షియల్ ఆస్తి యావత్తు. హద్దులు: తూర్పు: ఎం. నెట్టికంతయ్య గారి ఇల్లు, పడమర: ఎం. రంగస్వామి గారి ఇల్లు, ఉత్తరం: ఎం. అంజినమ్మ గారి ఇల్లు, దక్షిణం: రాస్తా, తూర్పు-పడమర: 22 అ॥లు, ఉత్తరం-దక్షిణం: 25 అ॥లు. మొత్తం విస్తీర్ణం 61.11 చ॥గ॥లు లేదా 550 చ॥అ॥లు.

టైటిల్ హోల్డర్ పేరు: 1) శ్రీ కె. ఖాజన్న, తండ్రి: హనుమంతప్ప, 2) శ్రీమతి లాలమ్మ కరిమిటి, భర్త: హనుమంతప్ప

**రిజర్వు ధర: రూ. 5,15,000/-   ధరావత్తు సొమ్ము: రూ. 51,500/-**

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలు కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, చిప్పగిరి బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 94409 05422.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి. మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com, హెల్ప్ డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com.

తేది: 15.05.2026, ప్రదేశం: కర్నూలు   సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

04 page 19_04 page 19.qxd 18-05-2026 PM 10:29 Page 1



## ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టినందుకు కక్షసాధింపు చర్యలు: బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి




**కర్నూలు అర్బన్, మే 18 ప్రభాతవార్త :** ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నందుకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అధికార తెలుగుదేశం పార్టీ రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని వైసీపీ యువనేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కర్నూలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ వైఖరిని, స్థానిక నేతల తీరును తీవ్రంగా తప్పుపట్టారు. మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వైసీపీ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారని, అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారని బైరెడ్డి ఆరోపించారు. ఈ పోలీసుల అరాచకాలకు నిరసనగా ఈ నెల 14వ తేదీన తాము భారీ ధర్నా నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు.

**బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి :**

పట్టణంలో జరిగిన కొన్ని ఘటనలపై స్పందిస్తూ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అధికారుల తీరును ఎండగట్టారు. కర్నూలు పట్టణానికి చెందిన సతీష్ అనే యువకుడి ఆత్మహత్యకు కారణమైన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సిటీ యువజన అధ్యక్షుడు బాలు అనే యువకుడిని పోలీసులు వేధించడం తగదని, ఆ వేధింపులను తక్షణమే ఆపాలని ఆయన కోరారు. బాధితులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తాము కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

**ప్రధానంగా గత మూడు రోజులుగా నాపై వస్తున్న విమర్శలపై ఘాటుగా..**

ప్రభుత్వాన్ని, మంత్రులను ప్రశ్నించినందుకు గత మూడు రోజులుగా టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలతో పాటు స్థానిక రౌడీ షీటర్లు కూడా నాపై రకరకాలుగా మాట్లాడుతున్నారు. నిన్న మొన్న మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి. వెంకటేష్ కూడా అనుచితంగా మాట్లాడారు. వీరందరి విమర్శలకు సమాధానం చెప్పడానికే ఈ ప్రెస్ మీట్ పెట్టాల్సి వచ్చిందనీ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తెలిపారు. స్థానిక మంత్రి టి.జి. భరత్ సతీష్ కుటుంబాన్ని పిలిపించి, వారికి అండగా నిలబడి న్యాయం చేసి ఉంటే ఈ పట్టణంలో భరత్ స్థాయి 100 శాతం పెరిగేదన్నారు. కానీ అలా చేయకుండా, ప్రశ్నించే వారిపై విమర్శలకు దిగడం సరికాదని హితవు పలికారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం ఇలాంటి దాడులకు తెరదించాలని ఆయన కోరారు. వైసీపీ కార్యకర్తలకు ఎక్కడ ఏ అన్యాయం జరిగినా సహించేది లేదని, వారి రక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి స్పష్టం చేశారు.

## పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలి

**కర్నూలు అర్బన్ మే 18 ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పెరిగిన పెట్రోల్ మరియు డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ కర్నూలులో రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచబోమని, అవసరమైతే తగ్గిస్తామని ప్రజలకు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తరువాత మాట తప్పి, రాష్ట్ర ప్రజలపై అదనపు భారం మోపుతున్నారని విమర్శించారు. దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికంగా పెట్రోల్, డీజిల్ ధరలు ఉండటం బాధాకరమని పేర్కొంటూ నిరసన ర్యాలీ నిర్వహించారు.



అనంతరం కర్నూలు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించి, పెరిగిన ఇంధన ధరలను వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక, నియోజకవర్గ నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక వ్యాట్‌తో ప్రజలపై భారాలు మోపుతున్న కూటమి ప్రభుత్వం




**కర్నూలు అర్బన్ మే 18 ప్రభాతవార్త**

పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటసాని శివ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీ ఎద్దుల బండ్లు, ఆటోలను లాగుతూ వినూత్నంగా సాగింది. కాటసాని నివాసం నుంచి ప్రారంభమైన ర్యాలీ కల్లూరు తహసీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి ఎమ్మార్వో ఆంజనేయులు కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం పెట్రోల్ ధర రూ.113.62, డీజిల్ ధర రూ.101.24కి చేరడం వెనుక ప్రభుత్వ అధిక వ్యాట్ విధానమే కారణమని, పెరిగిన ఇంధన ధరల కారణంగా రాష్ట్ర ప్రజలపై ఏటా సుమారు రూ.3,391 కోట్ల అదనపు భారం పడుతోందని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇంధన ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు అధిక వ్యాట్‌తో ప్రజలపై భారాలు మోపుతోందని విమర్శించారు. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో రవాణా ఖర్చులు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వ్యాట్ తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని, లేదంటే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## బాదితులకు చట్టపరమైన న్యాయం చేస్తాం



**నంద్యాల,క్రైమ్,మే 18ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారము నిర్వహించిన పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో యస్పి స్వయంగా పిర్యాదులను స్వీకరించారు ఈకార్యక్రమంలో 114 దరఖాస్తులు అందాయి జిల్లాలోని వివిద ప్రాంతా నుండి వచ్చిన సమస్యలను క్షుణంగా తెలుసుకున్నారు. ప్రతి పిర్యాదుపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చట్టం పరదిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని బాదితులకు యస్పి భరోసాఇచ్చారు. అనంతరము సంబందిత అదికారులకు యస్పి పలు సూచనలు చేశారు. ప్రజల నుంచి వచ్చిన పిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా పునరావృతము కాకుండా చర్యలు తీసుకోవాలని అదేశించారు. చటన్టపరముగా పరిస్కారం సాద్యమైన అంశాలను నిర్ణీత గడువులోపు పరిస్కరించి బాదితులకు న్యాయం చేయాలని సూచించారు.

## ఆపెట్రోల్, డీజిల్ ధరలపై వైఎస్సార్‌సీపీ భారీ నిరసన

**ఆదోని క్రైమ్, మే 18 ప్రభాతవార్త :** పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆదోని నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదోని నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే వై సాయి ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు, యువ నాయకుడు వై జయ మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శశికళ , రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, మాజీ చైర్మన్లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై జయ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తామని ప్రకటించారని, అయితే ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో ఇతర రాష్ట్రాల కంటే అధిక ధరలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆదోనిలో భారీ ర్యాలీ నిర్వహించి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లారు. అక్కడ సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి, పెరిగిన ఇంధన ధరలను తక్షణమే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారం తగ్గించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.




## ప్రవేటు స్కూళ్లపై.. కఠిన చర్యలు

**: బడి పిలుస్తోందిను ఉద్యమంలా నిర్వహించాలి**

**నంద్యాల, మే 18,ప్రభాతవార్తప్రతినిధి :** ప్రభుత్వం పాఠశాల్లో విద్యార్థుల చేరికలను బారీ స్థాయిలో పెంచేందుకు చేపడుతున్న బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదికారులను అదేశించారు. సోమ వారము పిజిఆర్‌యస్ హాల్లో ప్రజా పిర్యాదులు స్వీకరణ అనంతరము బడి పిలుస్తోంది కార్యక్రమంపై అదికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ బడి పిలుస్తోంది కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల నుంచి ప్రభుత్వ పాఠశాల్లో ఒకటో తరగతి చేరికలను పెంచడము ప్రదాన ల్యోమని తెలిపారు. ఈ మేరకు మంగళ వారము అన్ని శాఖల అదికారులు క్షేత్ర స్థాయిలో విస్తృత పర్యటనలు నిర్వహించాలని అదేశించారు. మండల ప్రత్యేక అదికారులు తమ మండలాల్లో మున్సుపల్ ప్రత్యేక అదికారులు మున్సుపాల్టిల్లో అర్డిఓలు తమ నియోజక వర్గ పరిదిలో ప్రత్యక్షంగా పర్యటించి విద్యార్థుల చేరికల పురోగతిని సమీక్షించాలని సూచించారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదేళ్లు పూర్తి చేసుకున్న దాదాపు 10వేలమంది పిల్లలు ఉన్నప్పటికి వారిలో కేవలము 6500 మంది మాత్రమే ప్రభుత్వం పాఠశాల్లో ఒకటవ తరగతిలో చేరారని కలెక్టరు వెల్లడించారు. మిగిలిన పిల్లలను ప్రవేటు పాఠశాల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు అసక్తి చూపుతున్న నేపద్యములో ప్రభుత్వం పాఠశాల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య సౌకర్యగాలు ప్రభుత్వప్రోత్సాహక పథకాలపై ప్రజల్లో మరింత అవగాహణ కల్పించాలని అదికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీస వసతులు కూడా లేని కొన్ని ప్రవేటు పాఠశాలలు రేకుల షోడ్డు అసంపూర్తి భవనాలల్లో నడున్నప్పటికి తల్లిదండ్రులను అకర్శిస్తు పిల్లలను చేర్చు కుంటూన్నాయని కలెక్టరు పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం పథకాల డబ్బులను లక్ష్యంగా చేసుకుని నాణ్యతలేని విద్యా సంస్తదలు కొనసాగుతున్న నేపద్యములో అనుమతులు లేకుండా ప్రీ ప్రైమరీ ప్రైమరి తరగతులు నిర్వహిస్తూ మూడు సంవత్సరాల చిన్నారులను కూడా నర్సరీ ఎల్కెజీల్లో చేర్చుకుంటున్న పాఠశాలలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. నిబందనలకు విరుద్దంగా నడుస్తున్న విద్యాసంస్థలును సీజ్ చేయడముతో పాటు అక్రమ అనుమతులు మంజూరు చేసినట్లు తేలితే పంబందిత అదికారులపైచర్యలు తప్పవన్నారు. అంగన్‌వాడీ అయాలు అంగన్‌వాడీ టీచర్లు ప్రభుత్వ పాఠశాల ఉపాద్యాయులుసమిష్టిగా తల్లిదండ్రులను కలసి ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు నాణ్యమైన విద్యపై అవగాహణ కల్పించాలని కలెక్టరు సూచించారు. బడిబాట కార్యక్రమం ద్వారా ఇప్పటికే దాదాపు 500మంది పిల్లలను గుర్తించినట్లు వెల్లఇస్తూ వారిని వెంటనే ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని అదికారులును అదేశించారు. చేరికలడ్రైవ్ సమయంలో స్కూల్లో హెడ్‌మాస్టర్లు ఉపాద్యాయులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని స్పష్మటు చేశారు. ప్రత్యేక అదికారులు అసరమైతే తమ వాహనాల్లోనే పిల్లలను తీసుకుని వెల్లి స్కూళ్ల చేర్పించాలన్నారు. ప్రవేటు పాఠశాల్లో చదువుతున్న పేదకుటుంబాల పిల్లలపై ప్రత్యేకదృష్టి పెట్టాలని ప్రతి ప్రత్యేక అదికారి తమ పరిదిలో కనీసము ఒక గ్రామాని అదర్శంగా తీర్చిదిద్దాని అక్కడి పిల్లలుందరినీ ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించేలా చర్యలు చేపట్టాలని కలెక్టరు అదేశించారు.



## జలధార జలహారతి పనుల్లో పురోగతి వేగవంతము చేయండి

**నంద్యాల, మే 18,ప్రభాతవార్తప్రతినిధి** జిల్లాలో అమలుఅవుతున్న జలదార జలహారతి కార్యక్రమంపనులను వేగవంతముగా పూర్తి చేయాలని యంపిడిఓలను కలెక్టరు అదేశించారు. సోమవారము అమె గ్రీవెన్సు అనంతరము నిర్వహించిన సమీక్ష సమావేశములో అదికారులతో వివిద అంశాలపై సమీక్ష నిర్వహించారు. అమె మాట్లాడుతూ జలదార జలహారతి కార్యక్రమంపై ప్రతి శనివారము ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్సులో జిల్లాల వారీగా సమీక్ష జరుగుతోందని తెలిపారు. జిల్లాలో గుర్తించిన పనుల సంఖ్య కలెక్టరు కార్యాలయానికి పంపిన ప్రతిపాదనలుమంజూరు అయిన పనులు ప్రారంభమైన పనులు పూర్తియిన పనుల పురోగతిపై ప్రత్యేక పరిశీలన జరుగుతోందన్నారు. గుర్తించిన పనుల సంఖ్యకు అనుగణంగా మంజూరు పొందేలా అదికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.




**సెన్సస్‌హౌస్ లిస్టింగ్ పూర్తి చేయాలి**

జిల్లాలో సెన్సస్ హౌస్ లిస్టింగ్ అపరేషన్ ప్రక్రియను వేగవంతముగా పూర్తి చేయాలని కలెక్టరు తహశీలు దారులుమున్సుపల్ కమీషనర్లను అదేశించారు. ఈసందర్భముగా అమె మాట్లాడుతూ జిల్లాలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతోందనిమే 20వ తేది నాటికి ప్రక్రియ పూర్తి చేయాలనఇసన అవసరము ఉందని కలెక్టరు స్పష్టము చేశారు. జిల్లాలో డోర్ లాక్‌గా నమోదు చేసిన గృహాల సంఖ్య అదికముగా ఉండటముపై కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేశారు. మ/క్యంగా గ్రామీణ ప్రాంతాలు అదికముగా ఉన్న జిల్లాలో ఇన్ని ఇళ్ల తాళాలు వేసి ఉండటము అనుమానస్పదముగా కనిపిక్షోందని పేర్కొంటూ అదికారులు క్షేత్రస్థాయిలోప్రతి ఇంటిని స్వయంగా సందర్శించి క్రాస్ చేక్ చేయాలని అదేశించారు.

## గిరిజన హ్యాబిటేషన్ అబివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రారంభం

**నంద్యాల టౌన్, మే 18,ప్రభాతవార్త** గిరిజన మరియు వెనుకబడిన హ్యాబిటేషన్‌ల సమగ్ర అబివృద్ధి ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్ద అమలు లక్ష్యంగా జిల్లాలో 14 మండలాల్లో ఎన్నిక చేసిన 48హ్యాబిటేషన్‌లల్లో మే 18 నుండి 25 తేది వరకు జన్‌బాగిరదీ కార్యక్రమం నిర్వహించబడుతుందని కలెక్టరు తెలిపారు. సోమవారము కలెక్టరేట్‌లో అమె మాట్లాడుతూ జిల్లాలోని 14మండలాలకు చెందిన 48హ్యాబిటేషన్‌లల్లో జన్‌భాగీదారి కార్యక్రమాన్ని నేటి నుండి 25వ తేది వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పియం జన్మన్ మరియు దజ్ గోవా గ్రామాల సమగ్ర అబివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రతి రోజు ప్రత్యేక కార్యచరణ ప్రణాళికతో కార్యక్రమాలను అమలు చేయాలని అదికారులను అదేశించారు. మే 19న అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రాబోవు రోజుల కార్యక్రమాలపై గ్రామస్తులకు పూర్తి స్థాయిలో అవామన కల్పించాలని సూచించారు. అలాగే జన్ సునవాయి కాక్యక్రమం నిర్వమించే ప్రదేశాలను ముందస్తుగనే నిర్ణయించి గ్రామపెద్దలు మరియు ప్రజలకు సమాచారము అందేలా చర్యలుతీసుకోవాలని తెలిపారు. మే 20న గ్రామాల్లో ట్రానెక్ట్ వాక్ నిర్వహించి డ్రైనేజి పారిశుద్యము ప్లాంటేషన్ తాగునీరు వంటి సమపస్యలను గుర్తించి నమోదు చేయాలని అదేశించారు. పిడిడ్వామా ఏపివోలు మండల స్థాయి అదికారులు గ్రామాన్ని పూర్తిగా సందర్శించి ప్రజల అవసరానలు క్షేత్రస్థాయిలో తెలుపుకోవాలని పేర్కొన్నారు. మే 21నుండి 23వ రకు సచివాలయాలు లేదా యంపిడివోలు నిర్ణయించిన ప్రదేశాలో జన్ సునవాయి కార్యక్రమాలునిర్వహించి గ్రామస్తులన పిర్యాదుల సమస్యలంను స్వీకరించాలని తెలిపారు. ఇలా ప్రతి రోజు అ 48 గ్రామాల్లో కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టరు అదేశించారు.



## కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసింది : మాజీ ఎమ్మెల్యే గంగుల

**ఆళ్లగడ్డ, మే 18, ప్రభాతవార్తః** అధికారంలోకి రాకముందు అమలు చేయలేని హామిలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం నిలువునా మోసం చేసిందని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి విమర్శించారు. వెస్సార్‌సీపీ పిలుపు మేరకు పెంచిన పెట్రోల్, డీజీల్ ధరలకు వ్యతిరేకంగా సోమవారం ఆళ్లగడ్డ పట్టణంలోని రెవిన్యూ కార్యాలయం వద్ద కార్యకర్తలు, నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అందులో భాగంగా ఆటోను తాడుతో లాగి వినూత్న నిరసన తెలిపారు. అనంతరం ఆళ్లగడ్డ మండల తహశీల్దార్ జ్యోతిరత న్కుమారికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత మం త్రి నారా లోకేష్ పాదయాత్రలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పెట్రోల్ బంకు కనిపించిన ప్రతిచోట ఆంధ్రలో ఇంత రేటు, పక్కరాష్ట్రంలో ఇంత రేటు అని కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలో వ్యత్యాసాలు చూపించిన అంశాన్ని గుర్తుచేశారు. అందులో భాగంగా బాదుడే బాదుడు అనే పేరుతో కార్యక్రమం నిర్వహించారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ధరలు పెరుగుతుంటే ఎందుకు పెదవి మెదపడం లేదన్నారు. అన్ని అంశాల్లో కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల సందర్భంగా ఎక్కడా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలపై భారంమోపమని కేంద్ర ప్రభుత్వం ప్రకటనలుచేసి ఎన్నికల ఫలితాలు వచ్చిన పదిరోజుల్లో మాటమార్చి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారని విమర్శించారు. పెట్రోల్, డిజిల్ ధరలు అన్నిరంగాలపై ప్రభావం చూపుతున్నారు. బ్యాటరీ వాహనాలు వాడమని సూచిస్తున్నారని ఇది సాధ్యమయ్యే పనేనా అన్నారు. వ్యవసాయరంగంలో యాంత్రిక పరికరాలు, డిజిల్‌పై అధారపడి పనిచేస్తున్నాయని పంట కోతలు, పొలం దున్నడం, నీటి సరఫరా అయిల్ ఇంజన్లు వంటి అంశాలు డిజిల్‌పైనే అధారపడి ఉంటాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ఎలా మోసం చేసిందో ప్రజలు గుర్తించాలన్నారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదివారం నిర్వహించిన సమావేశంలో పెట్రోల్ డిజిల్ ధరలు పెరిగితే ఏమి చేయాలని పెట్రోల్, డిజిల్, గ్యాస్ తమ ఇంట్లో తయారవుతా అంటూ మాట్లాడడం విడ్డూరం అన్నారు. ఎన్నికల ముందు ధరలు పెరగవని భరోసా ఇచ్చిన సంపద సృష్టిస్తామని చెప్పి సంపద సృష్టించకపోగా ప్రజలపై భారం మోపి వెన్నువిరుస్తున్నారు. ప్రజలనుదారుణంగా మోసిన అంశం రాష్ట్ర ప్రజలందరు గమనించాలన్నారు. పెంచిన పెట్రోల్, డిజిల్ ధరలను తగ్గించేవరకు పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గోపురం నరసింహారెడ్డి, ఎంపీపీ గజ్జల రాఘవేంద్రరెడ్డి, వైస్ ఎంపీపీ నాసరి నరసింహాప్రసాద్, శివనాగిరెడ్డి, ఓబులంపల్లి పిఏసీఎస్ మాజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, కెకె రెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి, మాదం చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.




## పెట్రలో డిజల్ దరలు పెంచి సామాన్యుల నడివిరుస్తున్నారు



**నంద్యాల , మున్సిపాల్టి, మే 18,ప్రభాతవార్త** పెట్రోల్ ,డిజల్ ధరలను కూటమి ప్రభుత్వం పెంచి సామాన్యుల నివిరుస్తున్నారని నంద్యాల మాజీ యంయల్ఎ శిల్పార విచంద్రికశోరురెడ్డి అన్నారు. పెంచిన పెట్రోలు,డీజల్ ధరలకు నిరసనగా సోమవారము నంద్యాలలో బారీ ర్యాలీ నిరసన కార్యక్రమము మాజీ యంయల్ఎ శిల్పా రవి సారథ్యంలో చేపట్టారు. ఇందులో బాగంగా నూనెపల్లె వద్ద ఉన్న ఉదయానంద హోటల్ వద్దనుండి కలెక్టరు కార్యాలయంవరకు నిరసపన ర్యాలీ చేపట్టారు. అనంతరము మాజీ యంయల్ఎశిల్పా రవి డిఆర్‌ఓకు వినతిపత్రము అందించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో చెప్పిన హామీలన్ని తుంగలో తొక్కిందని అరోపించారు. ముఖ్యంగా పెట్రోలు డీజల్‌దరలు పెంచమని చెప్పిన మాటలు నీటిలో కలిపి బారీగా పెంచి సమాన్యులు నడివిరుస్తున్నారని మరో విడతమరో 10 రూపాయలు కూడా పెంచనున్నాని అరోపించారు. ఈకార్యక్రములు వైసిపి చోట నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవం సందర్భంగా అవగాహన



**కర్నూలు హాస్పిటల్ మే 18 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. డీఎంహెచ్‌వో డా. వై కామేశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఎల్. భాస్కర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నుంచి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వరకు నినాదాలతో కొనసాగింది. ఈ సందర్భంగా డా. ఎల్. భాస్కర్ మాట్లాడుతూ అధిక రక్తపోటును"నిశ్శబ్ద హంతకుడు"గా పేర్కొన్నారు. గుండెపోటు, పక్షవాతం, మూత్రపిండాల సమస్యలకు ఇది ప్రధాన కారణమని తెలిపారు. ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం ఒకసారి రక్తపోటు పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఉప్పు తగ్గించిన ఆహారం, క్రమమైన వ్యాయామం, ఒత్తిడి నియంత్రణ ద్వారా రక్తపోటును అదుపులో ఉంచవచ్చన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే కోఆర్డినేటర్ డా. మహేశ్వర్ ప్రసాద్, డిస్ట్రిక్ట్ సర్వైలెన్స్ ఆఫీసర్ డా. విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా మలేరియా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ హేమసుందర్, డీఈఎంఒ ప్రకాష్ రాజు తదితర అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఐదుగురికి రెండు రోజుల జైలు శిక్ష

**ఆదోని క్రైమ్, మే18 ప్రభాతవార్త:**



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన ఐదుగురు ముద్దాయిలకు ఆదోని స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించింది. శిక్ష పడిన వారిలో అనంతపురం జిల్లా ఉరవకొండకు చెందిన వై. వసంతప్ప (46), ఆదోని కార్బన్‌పేటకు చెందిన బోయ రవికుమార్, ఎస్కేడీ కాలనీకి చెందిన కె.ఎస్. జమీల్ అహ్మద్ (44), కార్వాన్‌పేటకు చెందిన ఆర్. మంజునాథ్ (24), ఆదోనికి చెందిన ఎం.టి. విజయ్ కుమార్ (37) ఉన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వీరిని పోలీసులు కోర్టులో హాజరుపరచగా, రెండు రోజుల జైలు శిక్ష విధించింది. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని, ఇటువంటి చర్యలపై ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని హెచ్చరించారు.

## వ్యక్తిపై దాడి ఎస్పీని శరణు కోరిన బాధితుడు.

**నంద్యాల సిటీ,మే 18. ప్రభాతవార్త :**



సిరివెళ్ల మండలం గంగవరం గ్రామానికి చెందిన గంగమ్మ గుడి విషయంలో జరుగుతున్న ఆగడాలను ప్రశ్నించిన కోలకాని గోపాల్ ఇంటిపై మారణా యుధాలతో చంపడానికి ప్రయత్నించి న అదే గ్రామానికి చెందిన సాంబశివుడు, ఈశ్వరయ్య, రామకృష్ణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారిని సంప్రదించడం జరిగింది. ఈనెల 15వ తేదీ గంగవరం గ్రామంలో గల తన ఇంటిలో ఉండగా పైన పేర్కొన్న వ్యక్తులు ఇంటి మీద పడి దాడి చేయగా వారి నుంచి తప్పించుకుని అదే రోజు సిరివెళ్ల మండలం పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వగా నేటికీ ఎస్పై గారు స్పందించనందున, ఈరోజు ఎస్పీ గారిని ఆశ్రయించి తన బాధను సమస్యను వ్యక్తపరిచి ఫిర్యాదు చేయడం జరిగింది. పైన తెలిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయవలసిందిగా బా దితులు కోరుతున్నారు.